

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## ఇండోర్‌లో వైఎస్ఆర్ పర్యటన..కలెక్టర్‌కు సన్మానం



**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** తెలంగాణకు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి నరహరి కృషి ఫలితంగా మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరం దేశంలోనే క్లీనెస్ట్‌సిటీగా గుర్తింపు పొందిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు-ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరంలో శుక్రవారం సుదర్శన్‌రెడ్డి పర్యటించారు. తెలంగాణకు చెందిన ఐఏఎస్ అదికారి నరహరి ఇండోర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి చేపట్టిన పరిశుభ్రతపనులద్వారా విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ నరహారిని సుదర్శన్‌రెడ్డి శాలువా కప్పి సన్మానించారు. ఇండోర్‌లో ఆయన పర్యటించి గృహాల నుంచి చెత్త సేకరణ, తడి పొడి చెత్తల ద్వారా బయోగ్యాస్, సేంద్రియ ఎరువులు, రీరినబుల్ వస్తువుల తయారీ విధానాన్ని పరిశీలించారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



**ధారూరు,సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** ధారూర్ మండల కేంద్రంలో ముస్లింలు మిలాద్ ఉన్న నబి వేడుకల ు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు మోయిజ్ ఖురేషి ఆధ్వర్యంలో నినాదాలతో జామ మస్జిద్ నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రవక్త చూపిన మార్గం అ ఎసరించాలని ఆయన జీవితం మానవాళికి ఆదర్శమని అన్నారు. అనంతరం హైదరాబాదులోని దారు సలాంకు బయలుదేరారు. ఉల్ఫాత్, సల్మాన్, జమీర్,హైమద్, సులేమాన్, వివిధ గ్రామాల ముస్లింలు పాల్గొన్నారు.

## బిజెపినేత సత్యనారాయణను పరామర్శించిన హర్యానా గవర్నర్



సత్యనారాయణను పరామర్శించిన హర్నాన గవర్నర్

**కీసర,సెప్టెంబరు13,ప్రభాతవార్త:** బిజెపి పార్టీకి జాతీయ కార్యవర్గ సభ్యునిగా ఎనలేని సేవలందించిన మందార సత్యనారాయణను నాగారంలోని ఆయన నివాసంలో శనివారం హర్యాన గవర్నర్,మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ మందాడి సత్యనారాయణ అంచలంచెలుగా ఎదుగుతూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు రెండు పర్యాయాలు అధ్యక్షునిగా,సికింద్రాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే కంటెస్టుగా పనిచేశారన్నారు. పార్టీకి ఎనలేని సేవలందించి నీతి నిజాయతీ నిస్వార్ధంగా తన చివరి దశలో కూడా పార్టీ కోసం అహర్నిశలు ఆకాంక్షిస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు. తన ఆరోగ్యం బాగోగులు తెలుసుకునేందుకు తనని మర్యాద పూర్వకంగా కలుసుకోవడానికి తన నివాసానికి వచ్చానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు మాల్లరెడ్డి,మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమల్‌రెడ్డి,నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి,మాజీ జడ్పిటిసి సురేష్,బిజేఎ నాయకులు సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి,బిజ్జ శ్రీనివాస్‌గౌడ్,నాగరాజు యాదవ్, రవీందర్‌రెడ్డి,నక్క కిషోర్‌గౌడ్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ వ్యవస్థలో ప్రపంచ వ్యాప్తంగా మనమే గొప్ప..

### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్‌రెడ్డి





**వికారాబాద్, సెప్టెంబర్13, ప్రభాతవార్త :** న్యాయ వ్యవస్థలో ప్రపంచ వ్యాప్తంగా భారత న్యాయ వ్యవస్థ అందరికీ ఆదర్శవంతంగా ఉందని, ప్రపంచ వ్యాప్తంగా మన న్యాయ వ్యవస్థ ఎంతో గొప్పదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా లోక్ అధాలత్‌లో సుమారు 27 వేల కేసులు పరిష్కారమయ్యాయి. ఇందులో డ్రంకన్ డ్రైవ్ కేసులు సైతం ఉన్నట్లు న్యాయమూర్తి తెలిపారు. సివిల్ కేసులు 14. ప్రిలిటిగేషన్ కేసులు 94 పరిష్కారమైనట్లు న్యాయమూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,న్యాయ వ్యవస్థలో కోర్టులపై పని భారం ఎక్కువ అవడమో,సరిపడా న్యాయ మూర్తులు లేకపోవడం, మౌలిక సదుపాయాలు లేకపోవడమో ఇవన్నీ కారాణాల వల్ల సత్వర న్యాయం అందించలేకపోతున్నాం అని అన్నారు. లోక్ అదాలత్ ద్వార రాజీ పడితే కొన్ని కేసుల్లో అయినా సత్వర న్యాయం అందితే కోర్టుల మీద పని భారం తగ్గుతుందని తెలిపారు. ప్రజల్లో కోర్టల పై నమ్మకము పెరుగుందని, ప్రజల్లో శాంతి సామరస్యాలు నెలకొల్పేందుకు అవకాశం ఉంటుందని కేంద్ర ప్రభుత్వం 1987లో న్యాయ సేవా అధికార చట్టం తిసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. రాజీకి ఆమోద యోగ్యంగా కేసులన్నీ రాజీ కుదుర్చే అవకాశము ఉంటుందని తెలిపారు. ఇందులో భార్యభర్తల కేసులు, కుటుంబ తాగదాలా కేసులు, అన్నదమ్ముల కొట్లాట కేసులు, పొలాల గట్ల పంచాయతి కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మోటార్ యాక్సిడెంట్ కేసులు, ఇలాంటివి రాజి పడదగ్గ కేసులు పరిష్కరించబడుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి చంద్రకిశోర్. జిల్లా న్యాయసేవ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు. ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శాంతిలత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి వైష్ణవి, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.బస్వరాజ్, న్యాయవాదులు మాధవరెడ్డి, నాగరాజు, టి వెంకటేష్, రాము,శ్రీనివాస్, పిపిలు మేరాజ్ బేగం, అన్వేష్ సింగ్. సమీనా బేగం, టబ్బ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మీసేవా ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి కృషి

### ..తెలంగాణ మీసేవా ఆపరేటర్స్ అసోసిషియేషన్ అధ్యక్షులు బి.జీవన్‌ప్రసాద్





సమావేశంలో మాట్లాడుతున్న టిఎంఓఎ రాష్ట్ర అధ్యక్షులు బి.జీవన్‌ప్రసాద్,పాల్గొన్న కార్యవర్గ సభ్యుల దృశ్యం

**శామీర్‌పేట, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
మీ సేవా ఆపరేటర్ల సమస్యల పరిష్కరించి వారిని ఆర్థికంగ బలోపేతం చేయటమే తెలంగాణ మీసేవా ఆపరేటర్ల అసోసిషియేషన్ (టిఎంఒఎ) ప్రధాన ఉద్దేశమని ఆ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బి.జీవన్‌ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం శామీర్‌పేటలోని బృందావన్‌లో టిఎంఒఎ రాష్ట్ర కమిటీ కార్యవర్గ సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మీసేవా ఆపరేటర్ల సమస్యలపై పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగ రాష్ట్ర అధ్యక్షులు జీవన్‌ప్రసాద్ మాట్లాడుతూ 2017లో మాత్రమే మీ సేవా కమిషన్ పెంపు జరిగినట్లు, ప్రస్తుతం పెంపు ఫైల్ ప్రభుత్వ సెక్షన్స్‌లో పెండింగ్‌లో ఉందని, దానిని వెంటనే క్లియర్ చేసి ఆపరేటర్లను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి రోజు మీసేవ ఆపరేటర్లు దాదాపు 8గంటల నుంచి 12గంటల వరకు శ్రమిస్తూ ప్రభుత్వ సేవలను నేరుగాఅందిస్తున్నట్లుతెలిపారు. అయితేతిరుగుబాటులేని పరిస్థితిలో ఆరోగ్యసమస్యలను ఎదుర్కొంటున్నట్లుతెలిపారు. ప్రభుత్వంమీసేవాఆపరేటర్లనుఆదుకోవాలని,సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.ో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్, కోశాధికారి శ్రీకాంత్, వర్కింగ్‌ప్రసిడెంట్లు అశ్విన్‌గౌడ్, డి.జగదీశ్వర్, లక్ష్మినారాయణ, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సాగర్‌బాబు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌గౌడ్, శివకుమార్, పలు జిల్లాల బాధ్యులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 70కేసులు పరిష్కారం..


**తాండూరు,సెప్టెంబరు 13,ప్రభాతవార్త :**



వికారాబాద్ జిల్లా తాండూరు సివిల్ జడ్జి కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 70కేసులు పరిష్కారం అయ్యాయి. మండల్ లీగల్ అథారిటీ చైర్మన్, న్యాయమూర్తి శివలీల, అడిషనల్ జడ్జి అంబటి ప్రణయల ఆద్వర్యంలో లోక్ అధాలత్ నిర్వహించారు. ఇందులో సివిల్ కేసులు 02, క్యాలెండర్ కేసులు 21, చెక్ బౌన్స్ కేసులు 02, నేర అంగీకారం కేసులు 14, ప్రాథమిక విచారణలో ఉన్న కేసులు 15, సీసీ ఎక్సైజ్ కేసులు 16 పరిష్కరించారు. పిపి అన్వేష్ సింగ్, లోక్ అదాలత్ సభ్యులుమనోహర్‌రావు,చంద్రశేఖర్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పినమోని శ్రీనివాస్, చంద్రశేఖర్‌రెడ్డి, సీనియర్‌న్యాయవాదులు,కోర్టుసిబ్బంది పాల్గొన్నారు.

# రైతు ఋణమాఫీకి ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి

- రైతును గోసపెడితే ఉసురు తగులుతుంది
- నిర్బంధాలతో ఉద్యమాలను అణిచివేయలేరు
- సిఎం అపాయింట్‌మెంట్ తీసుకొని చర్చిస్తా: ఎంపి
- నిరాహారదీక్షలో ఈటల వెల్లడి





రైతుల నిరాహారదీక్షలో మాట్లాడుతున్న మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్

**ఘట్‌కేసర్, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** రైతులను మోసం చేసే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఘట్‌కేసర్ తహశీల్దార్ కార్యాలయం ముందు రైతు ఋణ మాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్ష శనివారంతో 4వ రోజుకు చేరుకుంది. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ దీక్షా శిభిరానికి చేరుకొని నిరాహారదీక్ష చేస్తున్న రైతులతో పాటు దీక్షలో కూర్చొని సంఘీభావం తెలిపారు. దీక్షలో బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మండలశాఖ అధ్యక్షులు బసవ రాజుగౌడ్, ప్రధానకార్యదర్శి పోలు భాస్కర్‌గౌడ్, కొమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, కట్ట మధుసూధన్‌రెడ్డి, రమేశ్‌నాయుడు, ఎర్రోళ్ల మురళీ, వంచ స్వప్న, బండిరాల సాయిరాం, రేఖ సోనియాలు కూర్చున్నారు. నిరాహారదీక్షలో పాల్గొన్న మాజీ ఎంపిపిలు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బండారి శ్రీనివాస్‌గౌడ్, బిజెపి మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్‌రెడ్డి, జిల్లా కిసాన్‌మోర్చ అధ్యక్షులు ఏనుగు రాజిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ఋణమాఫీ చేయకుండా జాప్యం చేయడంతో రైతులు ఋణాలు రీషెడ్యూల్ పంటల సాగు కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. అనంతరం మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఎద్దులు ఏడిస్తే సాగు కాదని, రైతులు ఏడిస్తే సర్కారుకు ఉసురు తగులుతుందన్నారు. ఋణమాఫీ కోసం రైతులు నిరాహారదీక్ష చేయడానికి టెంట్ వేసుకుంటే పోలీసులు తొలగించడం సరికాదని, అన్ని విషయాలలో పోలీసులు తమ మీద వేసుకొని సర్కారుకు ఊడిగం చేస్తున్నారని ఆయన విమర్శించారు. నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరని ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన పాలకులు ప్రజాసంక్షేమాన్ని విస్మరిస్తే పుట్టగతులుండవని, రైతులకు తమకు జరిగిన మోసాన్ని గుండెల్లో పెట్టుకొని ఎన్నికల సమయంలో తగిన ప్రతీకారం తీర్చుకుంటారని తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గంలో రైతు ఋణమాఫీ కాలేదని ఆర్థికశాఖ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్తే రూ.8.65 కోట్ల నిధులు లేక పెండింగ్‌లో ఉందని అంటున్నారని ఈసమస్యను పరిష్కరించేందుకు సీఎం అపాయింట్‌మెంట్ తీసుకొని చర్చిస్తామని ఎంపీ తెలియజేశారు. రాజ్యాంగబద్దమైన పదవుల్లో ఉండి పనిచేయని పాలకులకు బుద్ది చెబుతారని ప్రజాస్వామ్యంలో న్యాయనిర్ణేతలు ప్రజలేనని రైతులు, ప్రజల సమస్యలు తీర్చకుంటే పోరాటాల ద్వారానే తగిన న్యాయం జరుగుతుందన్నారు. ఋణమాఫీ కోసం పార్టీలకతీతంగా రైతులు చేపట్టిన రిలేనిరాహార దీక్షకు అందరూ మద్దతు ఉంటుందని ఎంపీ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆర్‌ఆర్‌ఎస్ఎస్ కన్వీనర్ కంట్లం గౌరీశంకర్, సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి, కొమిరెడ్డి ఉదయ్ ఎకుమార్‌రెడ్డి, బి.స్రవంతికృష్ణారెడ్డి, జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యురాలు కొమ్మిడి శోభారాణి, ఓబీసీ మోర్చ రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, మాజీ మున్సిపల్ అధ్యక్షులు విప్పర్ల హనుమాన్, మాజీ కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి, మాజీ కోఆప్షన్‌సభ్యులు బొక్క సురేందర్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు గడీల సంజీవరెడ్డి, వేముల మహేశ్వర్‌గౌడ్, చిలుగూరి ఆనంద్, మన్యం, ఆయా పార్టీల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ నియోజకవర్గంలో 28 అంగన్వాడి భవనాల మంజూరు

### సమావేశంలో ఎమ్మెల్యే శంకర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్,సెప్టెంబర్13,ప్రభాతవార్త:** షాద్ నగర్ నియోజకవర్గంలో విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, చిన్నారులు చదువుకునే అంగన్వాడీ భవనాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో..కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, ఫరుక్ నగర్ మాజీ జెడ్పిటిసి పి వెంకట్రాం రెడ్డి, కేశంపేట మండల పార్టీ అధ్యక్షులు వీరేశం, సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, గోపాల్ తదితరులు సమావేశంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా 6 మండలాలు రెండు మున్సిపాలిటీలో మొత్తం 28 నూతన అంగన్వాడి భవనాలను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించానని తెలిపారు. నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో అంగన్వాడీ భవనాలు లేక చిన్నారి విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యలు తన పర్యటన ద్వారా దృష్టికి రావడంతో స్వయంగా కృషిచేసి ప్రభుత్వంతో తీవ్రంగా ప్రయత్నం చేసి నియోజకవర్గ వ్యాప్తంగా 28 అంగన్వాడి కేంద్రాలను మంజూరు చేయించినట్లు తెలిపారు. గతంలో అనేక అంగన్వాడీలను సందర్శించినప్పుడు అక్కడి పరిస్థితులు చూసి ఎంతో బాధ కలిగిందని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. కొన్ని అంగన్వాడి భవనాలలో ఎలుకలు పందికొక్కులు చేరి విద్యార్థులు కనీసం కూర్చునే పరిస్థితి కూడా లేకపోతే ముందుగా సొంత నిధులతో వాటిని మరమ్మత్తులు చేయించిన దాఖలాలు కూడా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడి భవనాల నుండి మొదలుకొని డిగ్రీ పీజీ స్థాయి విద్యాసంస్థలను కూడా అభివృద్ధి చేసే దిశగా ముందుకు సాగుతుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యానికే మొదటి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విద్యాశాఖను తన వద్ద ఉంచుకున్నారని దీనికి అనుగుణంగానే రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో విద్య కోసం ఏం అడిగినా ప్రభుత్వం చేసేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. నియోజకవర్గంలో అంగన్వాడీ భవనాల మంజూరుకు తాను ప్రతిపాదనలు పంపగానే సంబంధిత పంచాయతీ శాఖ, సిఆర్డిఏ శాఖల వారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వసతులతో బాలవికాస కేంద్రాలు విరాజిల్లుతాయని అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా..షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రెసిడెంట్ నెంబర్ బి/ఈ/ఈజీఎస్/242/24/25 ప్రకారం చౌదరిగూడ మండలం రావిర్యాల, చౌదరిగుడా1, గాలిగూడా 2, లచ్చంపేట, ఫరూక్ నగర్ మండలం మొగలిగిద్ద, చించోడు1, మల్ల బాయి తండా, అన్నారం, కేశంపేట మండలం బైర్ఖాన్పల్లి పరిధిలోని తెట్టకుంట తండా, కాకునూరు, అల్వాల్, బోధునం పల్లి, కొందుర్గు మండల కేంద్రం, చెరుకుపల్లి, వెంకిర్యాల 2, శ్రీరంగాపూర్, అదేవిధంగా కొత్తూరు మండలం మల్లాపూర్ తాండ, సిద్దాపూర్ 2, నందిగామ మండలం శ్రీనివాసులు గుడా, నరసప్పగూడ 2, ధన్సింగ్ తండా, రంగాపూర్ 2 గ్రామాలకు మొత్తం 28 అంగన్వాడి భవనాలు మంజూరైనట్లు తెలిపారు. ఇందులో కొత్తూరు మున్సిపాలిటీలో రెండు, షాద్ నగర్ మున్సిపాలిటీలో ఆరు అంగన్వాడి భవనాలు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈమీడియాసమావేశంలో మాజీ జెడ్పిటిసిలు తాండ్ర విశాలా శ్రవణ్ రెడ్డి, పి వెంకట్రాం రెడ్డి, కేశంపేట మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం, సీనియర్ నాయకులు సురేష్ రెడ్డి, గోపాల్, శ్రావణ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

**కీసర,సెప్టెంబరు13,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి చెందిన సంఘటన శనివారం కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సిఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం కాప్రా ఎల్లారెడ్డి గూడెంకు చెందిన గౌరవ్ (32) తిమ్మాయిపల్లి నుండి కీసరకు తన కారులో కీసరకు వస్తుండగా లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడుపుతున్న టిప్పర్ లారీని ఢీ కొట్టాడు. గాయపడిన గౌరవ్‌ని 108 వాహనంలో గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ కేసును కీసర పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## షాద్‌నగర్‌లో వేట కొడవళ్లతో ఘర్షణ

### గంతల పృథ్వీరాజ్‌పై దాడి కత్తిపోట్లు

### ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పృథ్వీరాజ్

**షాద్‌నగర్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** ఇరు కుటుంబాల మధ్య చెలరేగిన చిచ్చు.. ఓ వ్యక్తి హత్యాయత్నానికి దారితీసింది. రోడ్డుపై ఇరువర్గాలు కత్తులు పట్టుకొని నరుక్కునేదాకా పరిస్థితి రావడంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. కుటుంబాల మధ్య తగాదా చిలికి చిలికి గాలి వానలా మారింది. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని కిషన్ పేట రైల్వే గేటు వద్ద జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. సీనియర్ నాయకుడు, కాంట్రాక్టర్ గంతల ప్రభు మొదటి భార్య కుమారుడు గంతల పృథ్వీ రాజ్ పై రెండో భార్య కుమారుడు గంతల నందీశ్వర్ కత్తులతో దాడి చేసినట్లు షాద్ నగర్ సిఐ విజయ్ కుమార్ తెలిపారు. ఉదయం తన పిల్లలతో పాల కోసం వెళ్లిన పృథ్వీరాజ్ తిరిగి వస్తుండగా కేశంపేట రైల్వే గేటు వద్ద అటకాయించిన నందీశ్వర్, భరత్ ఇరువురు కలిసి తమ వెంట తెచ్చుకున్న వేట కొడవళ్ళతో పృధ్వీరాజ్ పై హత్యాయత్నానికి ఒడిగట్టారు. రోడ్డుపై అందరు చూస్తుండగానే ఈ సంఘటన జరగడంతో స్థానికులు మహిళలు ఒక్కసారిగా భీతిలిపోయారు. రోడ్డుపై వేటకుడవలతో ఓవైపు రక్తం కారుతున్న మరోవైపు ఇరు వర్గాల చేతుల్లో కూడా కత్తులు కనిపించడం పట్టణంలో వివాదానికి దారితీసింది. ఒకరినొకరు దూషించుకుంటూ రోడ్డుపై హల్చల్ సృష్టించడంతో ఈ సంఘటన తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. ప్రస్తుతం తీవ్ర గాయాల పాలైన పృథ్వీరాజ్ ను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి స్థానికుల సహాయంతో మొదట తరలించారు. ఆ తర్వాత అతనికి మెరుగైన చికిత్స జరుగుతుంది. ఈ ఘాతుకానికి పాల్పడిన నందీశ్వర్, భరత్ ఇరువురిని పోలీసులు పట్టుకొని విచారించాల్సిన అవసరం ఉంది. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని సిఐ విజయ్ కుమార్ మీడియా అడిగిన ప్రశ్నకు వివరణ ఇచ్చారు. ఇరు కుటుంబాలలో తలెత్తిన వివాదమే దీనికి కారణమని తెలుస్తోంది. ఇటీవల నందీశ్వర్ వివాహ విషయంలో కొంత వివాదం జరిగిందని తెలుస్తోంది. వివాహానికి సంబంధించి వారి బంధువులలో నందీశ్వర్ కు గంతల వర్గానికి ఎలాంటి సంబంధం లేదని పెళ్లి చెడగొట్టారని, ఉద్దేశపూర్వకంగా జరగడం వివాహం రద్దు కావడం తదితర పరిణామాలతో ఇరువర్గాల మధ్య కక్ష పెరిగిందని తెలుస్తోంది. తనవివాహంచెడగొట్టారనిఉద్దేశంతో పృథ్వీరాజ్ ను అంతమొందించేందుకు నందీశ్వర్ ఈ ఘాతుకానికి పాల్పడి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారిస్తున్నారు. అంతకుముందు కూడా కుటుంబాల మధ్య కొంత వివాదం ఏర్పడి ఉంది.





## సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంను ఎంపిడిఓ ఆఫీస్‌కు తరలించాలి

### శామీర్‌పేట మాజీ ఎంపిపి పి.సీతారాములుగౌడ్

**శామీర్‌పేట, సెప్టెంబరు 13, ప్రభాతవార్త**

శామీర్‌పేటలో ఉన్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ప్రైవేట్ భవనంలో కొన్నేళ్ల నుంచి కొనసాగుతున్నందున త్వరలో ఖాళీ కానున్న శామీర్‌పేట ఎంపిడిఓ కార్యాలయంకు ఆ ఆఫీస్‌ను తరలించాలని శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ ఎంపిపి పల్లె సీతరాములుగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన శామీర్‌పేటలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు అన్ని సౌకర్యాలు ఉన్న స్థలంగా శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయం ఎంపిడిఓ ఆఫీస్ భవనం ఉంటుందన్నారు. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలకు, తూంకుంట మున్సిపాల్టీ, జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ వారికి అనుకూలంగ శామీర్‌పేట ఎంపిడిఓ ఆఫీస్ ఉంటుందని శామీర్‌పేట గ్రామం నుంచి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంను మారిస్తే మాత్రం శామీర్‌పేట ఎంపిడిఓ కార్యాలయంకు మార్చాలని ఆయన కోరారు. శామీర్‌పేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం తరలింపు కోసం గతంలో కలెక్టర్‌కు, తహసీల్దార్‌కు వినతిపత్రాలు అందించటం జరిగిందన్నారు. అయితే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం తరలించటానికి ఇటీవల సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసిందని అన్నారు. అయితే శామీర్‌పేటలోని ప్రభుత్వ స్థలంలో టెండర్లు లేకుండ, ప్రభుత్వ నిధులు ఖర్చు చేయకుండ ఏలా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం కోసం భవనాన్ని నిర్మించారని ఈ విషయంపై శామీర్‌పేట ఎస్ఆర్‌ఓను ఆర్‌టిఐ చట్టం కింద తాను వివరణ కోరటం జరిగిందని సీతరాములుగౌడ్ తెలిపారు. అయితే దీనికి ఎస్ఆర్‌ఓ స్పందించి ప్రభుత్వ స్థలంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం కోసం దాతల సహాయంతో భవనాన్ని నిర్మించినట్లు ప్రభుత్వ నిధులు ఖర్చు చేయలేదని వివరణ ఇచ్చారని అన్నారు. అయితే ఆ భవనానికి ఎన్ని నిధులు ఖర్చు చేశారు..దాతల నుంచి ఎన్ని డబ్బులు సేకరించి ఖర్చు చేశారని ఏ కాంట్రాక్టర్‌కు ఇచ్చారని పూర్తి వివరాలు ఇవ్వాలని కోరితే ఆ విషయంపై ఎస్ఆర్‌ఓ సరైన సమాధానం ఆర్‌టిఐ కింద ఇవ్వలేదని దాతల సహకారంతో నిర్మించామని ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదని, ప్రభుత్వం నుంచి ఖర్చు చేయలేదని తెలిపినట్లు ఆయన తెలిపారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవనం నిర్మాణం కోసం పెద్ద మొత్తంలో డబ్బులు దాతల నుంచి సేకరించారని ఎంత వసూల్ చేశారు..ఎన్ని రూపాయలు భవనానికి ఖర్చు చేశారనే విషయంపై ఆర్‌టిఐ కింద కోరినా స్పష్టంగా ఎస్ఆర్‌ఓ తెలుపలేదని పి.సీతరాములుగౌడ్ ఆరోపించారు. శామీర్‌పేట దర్గ వద్ద ఎస్ఆర్‌ఓ ఆఫీస్ కోసం నిర్మించిన భవనం వద్ద పూర్తి సౌకర్యాలు లేవని శామీర్‌పేట ఎంపిడిఓ కార్యాలయం వద్ద సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంను ఏర్పాటు చేయాలని మాజీ ఎంపిపి పి.సీతరాములుగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆర్థిక ఇబ్బందులతో మహిళ ఆత్మహత్య

**కీసర,సెప్టెంబరు13,ప్రభాతవార్త:**
ఆర్థిక ఇబ్బందులతో మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సిఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నీలం కమలమ్మ (50) అనారోగ్యం బాగాలేక,ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో తన ఇంటిలో ఎవరు లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఆమే కుమారుడు నీలం సంపత్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అభివృద్ధి పనులకు కృషి : కార్పొరేటర్



గాయిత్రినగర్‌లో మంచినీటి సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్.

**యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :**
ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు పాదయాత్రలు నిర్వహించి సమస్యలు పరిష్కారానికి కృషి చేయటం జరుగుతుందని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని గాయిత్రినగర్ 60 ఫీట్ల రోడ్డు, హరిహర సమీపంలో, తులసీనగర్‌లో జలమండలి మేనేజర్ అన్విత్‌తో కలిసి పర్యటించారు. అవసరమైన చోట భూగర్భ డ్రైనేజీ పనుల కోసం తగిన విధంగా అంచనాలను తయారు చేయాలని సూచించారు. ఇప్పటికే డివిజన్ పరిధిలోని అన్ని బస్తీల కాలనీలలో స్థానిక ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు సహకారంతో కోట్లాది రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ, మంచినీటి సఫరా, ఆధునిక వసతులు అభివృద్ధి చేయటం జరిగిందని తెలిపారు. మిగిలివున్న సమస్యలను కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేయిస్థామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాయిత్రినగర్ అధ్యక్షులు కృష్ణారావు, సయ్యద్ నసీర్, నూర్‌ఖాన్, కొండమ్ సంపత్‌రెడ్డి, సాంయ్యగౌడ్, సంజీవరెడ్డి, కాశినాథ్‌చారి పాల్గొన్నారు.

## నేడే బ్రిగేడ్ సిటాడెల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు

**యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :**
ప్రతి ఐదు సంవత్సరాలకొకసారి జరిగే బ్రిగేడ్ సిటాడెల్ అపార్ట్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఈనెల 14 ఆదివారం నిర్వహించనున్నారు. మొత్తం 1334 ఫ్లాట్లు ఉండగా అందులో సభ్యత్వ పొందిన వారికి మాత్రమే ఓటు హక్కు ఉంటుంది. 1050 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో పోటీలో ఏహెచ్‌సీ ప్యానల్, కమ్యూనిటీ ఫస్ట్ ప్యానల్, ఫోర్ట్ ఎస్టేట్ ప్యానలత్‌పాటు కొంతమంది ఇండిపెండెంట్‌గా కూడా పోటీ చేస్తున్నారు. అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శులుగా, సంయుక్త కార్యదర్శులుగా, కోశాధికారులుగా, జాయింట్ కోశాధికారిగా, డైరెక్టర్స్‌గా 15 మంది పోటీలో ఉన్నారు. ఈ ఎన్నికలకు అధికారిగా సబ్‌రిజిస్ట్రార్ యూసుఫ్ అలీ ఆధ్వర్యంలో జరగనున్నాయి. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రి 4 గంటల వరకు నిర్వహించి అదేరోజు ఎన్నికల ఫలితాలను వెల్లడిస్తారు.

## కాచి కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి

### - ఎంపీ బాబు సింగ్ కుష్వా




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి బాబు సింగ్ కుష్వా.

**మెహిదీపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలోని కాచి కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉత్తర ప్రదేశ్ మాజీ మంత్రి, జోన్ పూర్ ఎం.పీ బాబు సింగ్ కుష్వా తెలిపారు. కాచి కులస్తులందరూ సంఘటితంగా ఉంటూ తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కార్వాన్ కాచి సంఘం అధ్యక్షులు సురేందర్ సింగ్ ఆధ్వర్యంలో శనివారం కార్వాన్ లోని కాచి సంఘ భవనంలో కాచి కులస్తుల సమస్యలపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జోన్ పూర్ ఎం.పీ బాబు సింగ్ కుష్వా హాజరై మాట్లాడారు.. తెలంగాణలో కాచి కులస్తులు వెనుకబాటుకు గురి కావడం ఆవేదన కలిగించే విషయం అన్నారు. తెలంగాణలోని కాచి కులస్తులకు రిజర్వేషన్ ఫలాలు అందకపోవడంతోనే అభివృద్ధి చెందడం లేదనే విషయం నా దృష్టికి రావడం జరిగిందన్నారు. కాచి కులస్తులు బిసి (డి) నుంచి బీసీ(ఏ) లోకి మారితేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ విషయాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణలో నామినేటెడ్ పదవులలో కూడా కాచి కులస్తులకు అవకాశం కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో తెలంగాణ కాచి సంఘం అధ్యక్షులు బల్వీర్ సింగ్, తెలంగాణ కాచి సంఘం సలహాదారులు పురుషోత్తం సింగ్, కార్వాన్ కాచి సంఘం ఉపాధ్యక్షులు కుందన్ లాల్ సింగ్, సినోద్ సింగ్, అజయ్ సింగ్ సంఘం సభ్యులు తిలక్ సింగ్, చతుర్వేది సింగ్, సుభాష్ సింగ్, నితీష్ సింగ్, సోహన్ సింగ్, రాజేష్ సింగ్, రఘువీర్ సింగ్, ప్రీతం సింగ్ కాచి కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేధింపులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



తనకు జరిగిన అన్యాయంపై బుక్‌లెట్ విడుదల చేస్తున్న లెక్చరర్ సంజీవరెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
తనను మానసికంగా వేధింపులకు గురిచేసిన హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, మరో ఇద్దరు ఉన్నతాధికారులపై సమగ్ర విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలుగు లెక్చరర్ ఎన్. సంజీవరెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్లో మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాములు, రిటైర్డ్ హిందీ పండిట్ హరిహర నాథ్ గుప్తాతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. తాను హాలియాలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో తెలుగు లెక్చరర్‌గా విధులు నిర్వర్తిస్తున్నానని తెలిపారు. అయితే, ప్రిన్సిపాల్ తనపై కక్షగట్టి కులపరంగా వేధిస్తున్నానంటూ ఫిర్యాదు చేయగా, ఉన్నతాధికారులు ఎలాంటి విచారణ చేపట్టకుండానే తనను వికారాబాద్‌కు బదిలీ చేశారని తెలిపారు. అక్కడ తెలుగు పోస్టు లేకపోవడంతో తాను హైకోర్టును ఆశ్రయించగా, బదిలీ ఉత్తర్వులను రద్దుచేస్తూ విచారణ జరిగే వరకు హాలియాలోనే విధులకు ఉత్తర్వులిచ్చిందన్నారు. హైకోర్టు ఉత్తర్వులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఐదున్నర నెలల కాలయాపన తర్వాత 2024 ఆగస్టు 5న తిరిగి పోస్టింగ్ ఇచ్చారని తెలిపారు. తన విషయంలోనే కాదు మిగతా ఉద్యోగులను కూడా ప్రిన్సిపల్ వేధించారని ఆరోపించారు. కావున అతనిని విచారించి, తనకు న్యాయం చేయాలని వేడుకొన్నారు.

## నేడు పాతబస్తీలో మిలాద్ -ఉన్-నబీ ఊరేగింపు

**చార్మినార్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :**
మిలాద్-ఉన్-నబీ ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 14వ తేదీన పాతబస్తీలో ఊరేగింపును నిర్వహించనున్నామని మిలాద్ మర్కాజీ ఊరేగింపు జాయింట్ కన్వీనర్, ఖాద్రియా ఇంటర్నేషనల్ సోసైటీ అధ్యక్షులు ఖాద్రి తెలిపారు. పాతబస్తీ కాజీపురలో శనివారం ఆయన మాట్లాడుతూ ఆదివారం 11 గంటలకు మిశ్రీగంజ్ దర్గా నుంచి ఊరేగింపు ప్రారంభమై చార్మినార్‌కు చేరుకుంటుందని తెలియజేశారు. చార్మినార్ వద్ద పలు ప్రాంతాలకు చెందిన ఊరేగింపులు కలుస్తాయని ఆయన తెలిపారు. ఊరేగింపులో గుర్రాలు, ఒంటెలు ఉంటాయని ఆయన తెలియజేశారు..

## ఈవిఎంలతో ప్రజాస్వామ్య పునాదులు బలహీనపడే ప్రమాదం

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
ఎన్నికల నిర్వహణలో ఇవిఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్) వ్యవస్థతో ప్రజాస్వామ్య పునాదులను బలహీనపరిచే ప్రమాదం ఉన్నదని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో నిపుణుల హెచ్చరికలను ఇసిఐ పట్టించుకోకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కాన్ స్టిట్యూషనల్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ (సిఆర్‌పిసి) జాతీయ కన్వీనర్ సంగటి మనోహర్ అధ్యక్షతన ఇవిఎం వ్యతిరేక జాతీయ ఉద్యమంలో భాగంగా "ఇవిఎం వద్దేవద్దు.. బ్యాలెట్ పేపరే ముద్దు" అనే అంశంపై రౌండ్ టుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఆర్‌పిఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ డా.గాలి వినోద్ కుమార్, బిఎల్‌ఎఫ్ చైర్మన్ నల్ల సూర్యప్రకాశ్, రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు వి.జి.ఆర్. నారగోని, న్యాయవాది అమిన్ పిరా, బి.ఎన్.రత్న మీడియాతో మాట్లాడారు. ఇవిఎం హ్యాకింగ్, ట్యాంపరింగ్ లాంటి అడ్డదారుల్లో, అనైతిక, అనాగరిక, అప్రజాస్వామిక పద్ధతుల్లో గెలిచే తీరుకు స్వస్తిపలకాలని సూచించారు. నిస్వార్థ, నిజాయితీ, పారదర్శకత జవాబుదారీతనంతో కూడిన బ్యాలెట్‌తో ప్రజలు, ప్రజాస్వామ్యం గెలిచే ఎన్నికల కోసం పట్టుపట్టి ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. సంగటి మనోహర్ మాట్లాడుతూ ఇవిఎంల ప్రభావం, దుష్ఫలితాలు ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలపై పడటం ఖాయమని, అందుకే వాటిని ఎక్కడేగాని వాడకుండా నిషేధించాలన్నారు. అభివృద్ధి చెందిన ప్రపంచ దేశాలు ఎందుకు ఇవిఎంలు వాడటం లేదో ఒకసారి ఆలోచించాలన్నారు. ఇవిఎం వ్యతిరేక జాతీయ ఉద్యమం అన్ని సమస్యలకు ప్రత్యామ్నాయమని, దీనిని మహోద్యమంగా మార్చుతామని తెలిపారు. సమావేశంలో మాల మహానాడు అధ్యక్షులు చెన్నయ్య, అన్వరన్, మాస్టర్జీ, మహేశ్వర్‌రాజు, వివిధ రంగాల, వర్గాల ప్రముఖులు పాల్గొన్నారు.



సమావేశంలో అభివాదంచేస్తున్న గాలివినోద్‌కుమార్, నల్ల సూర్యప్రకాశ్, విజిఆర్ నారగోని, సంగటి మనోహర్, మహేశ్వర్‌రాజు తదితరులు

## జంట జలాశయాలకు తగ్గిన వరద ఉధృతి

### - నార్సింగి వద్ద తిరిగి తెరుచుకున్న ఔటర్ సర్వీసు రోడ్డు

**నార్సింగి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**
జంట జలాశయాలైన గండిపేట, హిమాయత్ సాగర్‌లకు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ఉధృతి తగ్గింది. శుక్రవారం హిమాయత్ సాగర్ జలాశయం వద్ద 4.గేట్లు 4.ఫీట్ల మేర ఎత్తి ఈసీ వాగులోకి 5354.క్యూసెక్కుల నీటిని వదిలి పెట్టారు. ఇన్‌ఫ్లో 4.వేలు ఉండేది. శనివారం వరద ఉధృతి తగ్గడంతో 2.గేట్లు మూసి వేశారు. ఇన్‌ఫ్లో 4.వేల నుంచి 500.క్యూసెక్కులకు తగ్గడంతో 2.గేట్లు 3.ఫీట్లు ఎత్తి ఈసీ వాగులోకి 1981.క్యూసెక్కుల నీటిని వదలి పెడుతున్నారు. అలాగే గండిపేట జలాశయంలో సైతం శుక్రవారం 6.గేట్లు 4.ఫీట్ల మేర ఎత్తి మూసీ నదిలోకి 2652.క్యూసెక్కుల నీటిని వదిలిపెట్టారు. శనివారం ఈ జలాశయంలోకి 1200.క్యూసెక్కుల ఇన్‌ఫ్లోకు పడిపోవడంతో 2.గేట్లు మూసి వేసివేశారు. 4.గేట్లను 3.ఫీట్ల మేర ఎత్తి 1352.క్యూసెక్కుల నీటిని మూసీలోకి వదులుతున్నారు. దీంతో వరద నీరు తగ్గడం వలన నార్సింగి ఔటర్ సర్వీసు వద్ద, మంచిరేవుల-నార్సింగి బ్రిడ్జి వద్ద రాకపోకలు పునరుద్ధరించారు. ఈ రెండు బ్రిడ్జిల పైనుంచి శుక్రవారం వరద నీరు పారడం వలన పోలీసులు పికెట్ ఏర్పాటు చేసి, వాహనాల రాకపోకలను నిలిపి వేయడంతో నార్సింగి, మంచిరేవుల గ్రామస్థులు ఇబ్బందులు పడ్డారు. మూసీ నది చల్లబడడంతో ఈ ప్రాంత ప్రజలు రెండు బ్రిడ్జిల పైనుంచి రాకపోకలు ప్రారంభించారు.

## 38 మిస్సింగ్ మొబైల్స్ యజమానులకు తిరిగి అందజేత

**చిక్కడపల్లి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** చిక్కడపల్లి క్రైం పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ సాయంతో 38 మిస్సింగ్ మొబైల్ ఫోన్‌లను గుర్తించి శనివారం యజమానులకు తిరిగి అందజేశారు. శనివారం స్థానిక పోలీసుస్టేషన్‌లో స్థానిక డిఐ ఎం.శంకర్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఏసీపీ ఎల్.రమేశ్‌కుమార్ హాజరై మొబైల్ ఫోన్లను యజమానులకు స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక క్రైం పోలీసులు క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ ఎల్. రమేశ్‌కుమార్ మాట్లాడుతూ మొబైల్ పోయిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఐఎంఈఐ నంబర్ రికార్డు ఉంచుకోవాలని, సీఈఐఆర్ పోర్టల్ సాయంతో మిస్సింగ్ ఫోన్లను వేగంగా గుర్తించగలుగుతున్నామని తెలిపారు. మొబైల్ ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రస్తుతం ప్రతి ఒక్కరికీ ఫోన్ అంటే ప్రాణం. ఇది మిస్ అయితే కలిగే ఇబ్బందులు అందరికీ తెలిసిందే. అయితే సరైన విధానం పాటిస్తే తిరిగి పొందడం సాధ్యమని చెప్పారు. తమ మిస్సింగ్ ఫోన్లు తిరిగి పొందిన బాధితులు ఆనందం వ్యక్తం చేస్తూ, వెంటనే చర్యలు తీసుకుని పారదర్శకంగా ఫోన్లు అందించినందుకు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. డయల్ 100 కు కాల్ చేయడం ద్వారా లేదా తెలంగాణ పోలీసు వెబ్‌సైట్ లేదా మీ సేవా కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు చేయడం ద్వారా పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌లను వెంటనే నివేదించాలని ఆయన ప్రజలను కోరారు. ప్రజల ఆస్తులను రక్షించడమే తమ ప్రధాన ధ్యేయ మని, భవిష్యత్తులో కూడా ఇలాంటి చర్యలు కొనసాగుతా యని పోలీసులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, సిబ్బంది, బాధితులు తదితరులు పాల్గొన్నారు.



పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను యజమానులకు అందజేస్తున్న చిక్కడపల్లి ఏసీపీ ఎల్.రమేశ్‌కుమార్


## మీరాలం ట్యాంక్ కేబుల్ బ్రిడ్జి రూట్ మ్యాప్‌ను మార్చాలి

### -బిల్డింగ్ ,ల్యాండ్ ఓనర్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్

**అత్తాపూర్ సెప్టెంబరు13, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతున్న మిర్యాలం ట్యాంక్ కేబుల్ బ్రిడ్జి రూట్ మ్యాప్‌ను మార్చాలని శివరాంపల్లి బిల్డింగ్ మరియు ల్యాండ్ ఓనర్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. శనివారం శివరాంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఈ కేబుల్ బ్రిడ్జ్ నిర్మాణం మరియు పార్కు ఏర్పాటు కోసం మా విలువైన ఇండ్లు, హాస్పిటల్ ఫంక్షన్ హాల్స్ ఇతర విలువైన వాణిజ్య సముదాయాలు కోల్పోవాల్సి వస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు నష్టం చేకూరే విధంగా ఉన్న ఈ ప్రాజెక్టును ఎందుకు నిర్మించాలని వారు ప్రశ్నించారు. ఈ బ్రిడ్జి నిర్మాణం వలన ఇక్కడ ఏర్పాటు చేసిన మీనా హాస్పిటల్లో ప్రతి సంవత్సరం రెండు లక్షలకు పైగా రోగులకు సేవలు అందించే 250 పడకల చారిటబుల్ హాస్పిటల్ ను కోల్పోవాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఈ రూట్ మ్యాప్ లో రెసిడెన్షియల్ గ్రేటెడ్ కమ్యూనిటీలు అనేకం ఉన్నాయని దీని వలన ఎంతోమంది తమ ఇళ్లను కోల్పోవాల్సి పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ రూట్ మ్యాప్ ను జూ పార్కు నుంచి కేబుల్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తే భూ సేకరణ సమస్య తలెత్తదని వారు స్పష్టం చేశారు. ప్రస్తుతమున్న రూట్ మ్యాప్ వలన చాలా భూసేకరణ చేయవలసి ఉంటుందని దీనివలన ఎంతోమంది భూమిని కోల్పోవాల్సి వస్తుందని ప్రాజెక్టు వ్యయం కంటే భూసేకరణకు వ్యయం చాలా ఎక్కువగా అవుతుందని వారు స్పష్టం చేశారు. జూ పార్కు నుంచి రూట్ మ్యాప్ తీయడం వలన భూసేకరణ సమస్య అసలు ఉండదని దాని వలన ప్రభుత్వానికి ఖర్చు కూడా తక్కువ అవుతుందని వారు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం చాలా తక్కువగా ఉంటుందని దీనివలన ఎంతో విలువైన భూమిని మేము కోల్పోవాల్సి వస్తుందని అసోసియేషన్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణం రూట్ మ్యాప్ ను మార్చకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## మీ సమస్యకు అండగా నిలుస్తా : విజయారెడ్డి



విజయారెడ్డిని కలిసి తమ సమస్యను తెలియజేస్తున్న బస్తీవాసులు


**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
జూబ్లీహిల్స్ డివిజన్ గురుబ్రహ్మనగర్‌లో కొందరు ప్రైవేటు వ్యక్తులు రహదారి కోసం తమ గుడిసెలను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని బస్తీవాసులు శనివారం ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ పి. విజయారెడ్డిని దృష్టికి తీసుకెళ్లారు. తమ సమస్యను విన్నవించుకొనేందుకు వారంతా కార్పొరేటర్ కార్యాలయానికి వెళ్లి కలిశారు. గత కొద్ది రోజులుగా ప్రైవేటు వ్యక్తులు తమ గుడిసెలను తొలగించే ప్రయత్నం చేస్తూ తమను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బస్తీవాసులకు తాను అండగా నిలుస్తానని అన్నారు. ఆదివారం బస్తీలో పర్యటిస్తానని వారికి హామీనిచ్చారు. బస్తీవాసులకు ఎలాంటి అన్యాయం జరగకుండా తాను ముందు నిలుస్తానని వారికి తేల్చిచెప్పారు.

## సంగీతం ద్వారా మానసిక ప్రశాంతత : లక్ష్మీకాంతశర్మ



**చిక్కడపల్లి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** సంగీతం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రముఖ రంగస్థల నటులు డాక్టర్ పిల్లుట్ల లక్ష్మీకాంతశర్మ అన్నారు. శనివారం సంకీర్తన సుధా వాహిని ద్వారా జరిగిన భక్తి సంగీత విభావరి కార్యక్రమం జరిగింది. గాయని, గాయకులు చుండూరు సుజాత, సాయిరాం దంపతులు, స్నేహితులు సూర్య చంద్ర నాగేశ్వర రావు, సుజాత కుమారి, లక్ష్మీ శాంతి తదితరులు అద్భుతంగా గానం చేశారు.

## ఉద్యోగవకాశాల కల్పనకు విద్యాసంస్థల కృషి అభినందనీయం : వైస్‌చాన్సలర్ కిషన్‌రెడ్డి



జెఎన్‌టియు వైస్‌చాన్సలర్ టి.కిషన్‌రెడ్డిను సత్కరించిన దృశ్యం

**హైదరాబాద్ సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉద్యోగవకాశాల కల్పనకు విద్యాసంస్థలు చేస్తున్న కృషి విలువైనవని జెఎన్‌టియు వైస్‌చాన్సలర్ టి. కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం అవంతి డిగ్రీ, పీజీ విద్యాసంస్థల స్నాతకోత్సవ సభ శనివారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన టి.కిషన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. అవంతి విద్యాసంస్థలు ఆ దిశలో చర్యలు తీసుకోవడం ఎంతో గొప్పవన్నారు. బాగ్ అంబర్‌పేట బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధి సిస్టర్ శ్రీలత వ్యక్తిత్వ వికాసం, భావోద్వేగాలను ఎలా అదుపులో పెట్టుకోవాలి అనే అంశాలపై ప్రసంగించారు. ప్రతి ఒక్కరు జీవితంలో వచ్చే ప్రతికూల అంశాలను సానుకూలంగా మలుచుకోవాలో వివరించారు. అవంతి విద్యాసంస్థల చైర్మన్, మాజీ మంత్రి ఎం. శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ తమ విద్యాసంస్థలు దేశంలోనే మొదటి రెండువందల కళాశాలలో స్థానం సంపాదించారన్నారు. ప్రధాన కార్యదర్శి ప్రియాంక మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన విజయాలు కళాశాలలోని బోధన గురించి వివరించారు. డాక్టర్ కె.లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ అవంతి విద్యార్థులు ఏఏ కంపెనీలలో ఎంత ప్యాకేజీ పొందారు తదితర వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హిందూ ఆంగ్ల పత్రిక ఉప సంపాదకులు రవికాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ రాకేశ్ మునక, విద్యాసంస్థల డైరెక్టర్(హెచ్ఆర్) డాక్టర్ వై.జయప్రద పాల్గొన్నారు.

## కామారెడ్డి డిక్లరేషన్‌లో గౌడ్‌లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
కామరెడ్డి బీసీ డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీ గౌడ్స్‌కి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం కమిటీ చైర్మన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి బిసి ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ మాజీ ఐఏఎస్ టి చిరంజీవులు, ఓబిసి బిజెపి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గందమల్ల ఆనంద్ గౌడ్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్లు బీసీలకు ఇచ్చిన అన్ని హామీలను బేషరతుగా తక్షణమే అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్లుగీత సొసైటీలకు 25 వైన్సులను కేటాయించాలని, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరును జనగామ జిల్లాకు నామకరణం చేయాలన్నారు. అలాగే తాటిచెట్ల పైనుంచి పడి మరణించిన, శాశ్వ వికలాంగులైన వారికి పది లక్షల ఎక్స్‌గ్రేషియాను తక్షణమే ఇవ్వాలని ఇప్పటికే పెండింగులో ఉన్న 13 కోట్ల 95లక్షలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి ఊర్లో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కల్లుగీత సొసైటీకి ఇవ్వాలి, చెట్ల పెంపకానికి ప్రభుత్వం సహకరించాలన్నారు. అలాగే 50 సంవత్సరాలు పైబడిన కలుగీత వృత్తిదారులకు ఐదువేల రూపాయలు పెన్షన్ తక్షణమే అమలు చేయాలన్నారు. కల్లుగీత కార్పొరేషన్ కు నిధులు కేటాయించి గౌడ యువత ఉపాధికి సహకరించాలని బిసి బందులోగౌడును అన్ని రకాలుగా ఆదుకోవాలని లేనిపక్షంలో భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గౌడ ఐక్యసాధన సమితి అంబాల నారాయణ గౌడ్. బీసీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎస్. దుర్గయ్య గౌడ్, యువ జాగృతి రాష్ట్ర అధ్యక్షులు సంపత్ గౌడ్, రెస్టారెంట్ బార్, అడ్ రెస్టారెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ గౌడ్, తాళ్ళ శ్రీశైలం గౌడ్, చీకటి ప్రభాకర్ గౌడ్, సింగం నాగేశ్వర్ గౌడ్, గోద వెంకటేష్ గౌడ్, కేశమోని శ్రీనివాస్ గౌడ్, బంటారం యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో అభివాదం చేస్తున్న విజయ్‌కుమార్‌గౌడ్, వెంకన్నగౌడ్, బాలరాజుగౌడ్, ఆనంద్‌గౌడ్, చిరంజీవులు, నారాయణగౌడ్ తదితరులు

## ఐక్యంగా సామాజిక వర్గ అభ్యున్నతికి పాటు పడదాం

### వడ్డెర సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు వేముల లక్ష్మణ్



కొత్తగా నియమితులైన వారితో వేముల లక్ష్మణ్, గుంజా శ్రీనివాస్, అశోక్ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**
వడ్డెర సామాజిక వర్గం ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించుకుంటూ సామాజిక అభ్యున్నతికి పాటుపడదామని అఖిలభారత వడ్డెర సంక్షేమ సేవా సంఘం జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం సంఘం కార్యాలయంలో వడ్డెర సంఘాన్ని బలోపేతం చేసేందుకు కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు ఆయన ప్రకటించారు. జాతీయ ప్రధాన కార్యదర్శి గా గుంజా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా అశోక్, జాతీయ సంయుక్త కార్యదర్శిగా మొక్కల శేఖర్, యువజన అధ్యక్షుడిగా డాక్టర్ వేముల లోకేష్, యువజన కార్యదర్శిగా డాక్టర్ వేముల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శిగా వేముల మధుసూదన్ లను నియమించినట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో ఉన్న వడ్డెరలను ఐక్యం చేసి సామాజిక వర్గం సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకుంటామని అన్నారు. పేదరికంలో మగ్గుతున్న వడ్డెరలను సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల ద్వారా అన్ని రంగాలలో అభివృద్ధికి కృషి చేసేందుకు కార్యవర్గం శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు.

## దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జిపై అవగాహన నడక




సెప్సిస్‌పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
ప్రపంచ సెప్సిస్ డే సందర్భంగా ఇండియన్ సొసైటీ ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్(ఐఎస్‌సీసీఎం) హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో శనివారం దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జిపై అవగాహన నడకను నిర్వహించారు. 'సెప్సిస్‌ను ఆపండి-ప్రాణాలను కాపాడండి' అనే అంతర్జాతీయ అంశంతో ఈ నడకను కొనసాగించారు. ఈ సందర్భంగా ఐఎస్‌సీసీఎం హైదరాబాద్ చాప్టర్ అధ్యక్షుడు డాక్టర్ మణిమాల రావుతోపాటు డాక్టర్ శ్యాంసుందర్, డాక్టర్ చందన, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ భవానీప్రసాద్, డాక్టర్ శ్వేత తదితరులు మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా సెప్సిస్ ఎవరికైనా రావచ్చని, అది వేగంగా విస్తరిస్తుందన్నారు. శరీరంలో ఏదైనా ఇన్ఫెక్షన్ వచ్చినప్పుడు దానిపై మరో రోగ నిరోధక శక్తి అతిగా స్పందిస్తే వచ్చే ప్రాణాంతక పరిస్థితే సెప్సిస్ అన్నారు. సమయానికి చికిత్స చేయకుంటే ఇతర అవయవాలపై దీని ప్రభావం పడుతుందన్నారు. సరైన అవగాహన, సమయానికి చికిత్స చేయడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా సెప్సిస్‌పై వాస్తవాలు, నిరోధక చర్యలు, నియమాలతో కూడిన సమాచార బ్రోచర్లను ప్రజలకు అవగాహన నిమిత్తం పంపిణీ చేశారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పలువురు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నృత్య ప్రదర్శనలో వర్షిణికి బాల రత్న,బెస్ట్ డ్యాన్సర్ అవార్డు



బాల రత్న,బెస్ట్ డ్యాన్సర్ అవార్డు అందుకున్న సి.వర్షిణితో లార్డ్‌వెన్స్ హైస్కూల్ కరస్పాండెంట్ దీపక్ కుమార్, తల్లి దండ్రులు ప్రవీణ్ కుమార్, మధుసుధ

**చార్మినార్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** నృత్య ప్రదర్శనలో శ్రోతలను ముగ్దుల్ని చేసిన ఘాన్సీ బజార్‌లోని లార్డ్ వెన్స్ మోడల్ హైస్కూల్‌కు చెంది నాలుగువ తరగతి విద్యార్ధిని సి.వర్షిణికి బాల రత్న బెస్ట్ డ్యాన్సర్ అవార్డు లభించింది. జగిత్యాలలోని విరుపాక్ష ఫంక్షన్ హాల్‌లో గాన కోకిల కళానికేతన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలోమాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్.రమణ, సినీ ఆర్టిస్ట్ శివారెడ్డి, కళానికేతన్ వ్యవస్థాపకులు ఎలిగేటి రాజేంద్ర ప్రసాద్, అధ్యక్షులు రవి కుమార్‌లు కలిసి సి.వర్షిణికి బాల రత్న బెస్ట్ డ్యాన్సర్ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యావేత్త, లార్డ్‌వెన్స్ హైస్కూల్ కరస్పాండెంట్ దీపక్ కుమార్ మాట్లాడుతూ నృత్య ప్రదర్శనలో వర్షిణి ప్రతిభను కనపరిచి అందరిని ఆకట్టుకుందని, అవార్డు లభించటం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో దీపక్ కుమార్, వర్షిణి తల్లిదండ్రులు సి.ప్రవీణ్ కుమార్, మధుసుధ పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు అనూహ్యస్పందన

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**
విద్యార్థులకు విలువలతో కూడిన పరిశ్రమకు దగ్గా నైపుణ్యం అందించేందుకు టెక్స్ అకాడమీ సంస్థ ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తుందని అ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ జహీరుద్దీన్ తెలిపారు. శనివారం బాలంరాయిలోని క్లాసిక్ గార్డెన్‌లో నిర్వహించిన జాబ్ మేళాలకు ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగిం చారు. దేశంలో అభివృద్ధి సంస్థల్లో టెక్స్ అకాడమీ ఒకటని తెలిపారు. డిగ్రీ, డిప్లొమో, ఇంజనీరింగ్ చదివిన విద్యార్థుల కు వివిధ సంస్థల్లో ఉద్యోగాలు ఇచ్చుటకు ప్లేస్ మెంట్ ఆఫ ర్లు ఇస్తున్నామన్నారు. 14 సంవత్సరాల నుంచి నిర్వహిస్తు న్న టెక్స్ అకాడమీ ఆధ్వర్యంలో నాలుగు రాష్ట్రాల్లో 8 శాఖల ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.

## ఫోర్జరీ డ్యాకుమెంట్స్‌తో ప్లాట్ అమ్మేందుకు యత్నం

### - గెజిటెడ్ అధికారి అరెస్ట్

**అత్తాపూర్ సెప్టెంబరు13 ,ప్రభాతవార్త :**
మృతి చెందిన మహిళ పేరుతో పోర్జరీ డాక్యుమెంట్ సృష్టించి స్థలం అమ్మెందుకు యత్నించిన ప్రభుత్వ గెజిటెడ్ అధికారితో పాటు మరో వ్యక్తిని పోలీసులు ఆరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ క్యాస్ట్రో వివరాల ప్రకారం... మెహిదిపట్నం ప్రాంతానికి చెందిన ఆయేషు సుల్తానాకు రాజేంద్రనగర్‌లోని బుద్వేల్ గ్రామంలో సర్వే నెంబర్ 95లోని ప్లాట్ నెంబర్ 520లో 277 గజల స్థలం ఉంది. కాగా ఆయేష 2019లో మృతి చెందాడంతో ఆ ప్లాట్ వద్దకు ఎవరు రాక పోవడంతో స్థానిక రియల్ వ్యాపారులు దానిని కబ్జా చేసేందుకు యత్నించారు. మద్య వర్తుల ద్వారా విషయం తెలుసుకున్న ములుగు జిల్లా అగ్రికల్చర్ విశ్వ విద్యాలయంలో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న నవీదుల్ హఫీజ్, రియల్ వ్యాపారి ఉబేద్ బిన్ మెహ్మద్ కలిసి తన కుంటుంబ సభ్యులపై పోర్జరీ డాక్యుమెంట్‌ను సృష్టించారు. ఓ మహిళతో ఆ స్థలాన్ని ఎలాంటి చెల్లింపులు లెకుండా పవర్ ఆఫ్ అథర్టి డ్యాకుమెంటను తయారు చేశారు. దీని ఆధారంగా ఆ ఆస్తిని 2024లో జహంగీర్ అనే వ్యక్తి ఇతరుల అమ్మకాలు చేశారు. విషయం తెలుసుకున్న ఆయేష కోడుకు మొహమ్మద్ ఇమియాజ్ హుస్సేన్ రాజేంద్రనగర్ పోలీస్‌లకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు దార్యప్తు చేసి అసలు దోషులైన నవీదుల్ హఫిజ్, ఉబెబ్బిన్ మెహమ్మద్‌లను ఆరెస్ట్ చేశారు. ఈ కేసుతో ప్రమేయం ఉన్న మరో ముగ్గురు పరారిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## విద్యార్థినులను వేధిస్తున్న నిందితులు అరెస్టు

**గోషామహల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**
వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసిస్తూ హాస్టల్స్‌లో ఉండే విద్యార్దీనులను వేధిస్తున్న నిందితులను సుల్తాన్‌బజార్ పోలీసులు అదుపులోకితీసుకుని కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ నర్సింహ్మా కథనం ప్రకారం సుల్తాన్‌బజార్‌అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ మట్టయ్య పర్యవేక్షణలో చాకిలి ఐలమ్మ విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల సెల్‌ఫోన్లు నెంబర్లను ఇతరుల ద్వారా కరీంనగర్ నవాబ్‌కు చెందిన పిల్లి శ్రీనివాస్(23), వృత్తి రీత్యా డ్రైవర్, సురంపల్లి వెంకటేశ్వరలు(19), వరంగల్ అర్బన్‌కు చెందిన సముద్రాల హరీష్(25) బోరబండలో నివాసం ఉంటున్నారు. ఈ ముగ్గురు కలిసి ఇతరు ద్వారా విద్యార్దులను సెల్‌ఫోన్లు నెంబర్లు సేకరించివాట్సాప్ కాల్స్ ద్వారా, విద్యార్ధీనుల వైవాహిక స్థితి, ఆరోగ్యసమస్యలు, సున్నితమైన గైనకాలజీ సంబంధితప్రశ్నలు అడిగి, చెకప్‌కోసం మియాపూర్, దిల్‌సుఖ్‌నగర్, కూకట్‌పల్లి ప్రాంతాలకు రమ్మని వత్తిడి తీసుకువస్తున్నారు. ఆరోగ్య పరీక్షల పేరిట విద్యార్దులను మభ్యపెట్టే ప్రయత్నంలో నిరంతరం వేధిస్తూ, తప్పుడు సందేశాలను పంపించడం జరుగుతుందన్నారు. హాస్టల్ నుండి 20మంది విద్యార్దీనులు కనిపించడంలేదని అబద్ధపు ప్రచారం జరిగిందన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం విద్యార్దీనుల వ్యవహారాల డైరెక్టర్ వినితాపాండే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించగా ముగ్గురు యువకుల సెల్‌ఫోన్లుద్వారా వస్తున్న మెసెజీలు, వాట్సాప్ కాల్స్ ను గుర్తించి అదుపులోకి తీసుకుని సెక్షన్78(2), 79బిఎన్ఎస్ ,72ఐటి యాక్టుకింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పర్చగా ఆ ముగ్గురిని రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. కేసును చేధించడంలో ఇన్‌స్పెక్టర్ కుంభం నర్సింహ, డిటెక్టవ్ ఇన్‌స్పెక్టర్ పి.ధర్మారావు, ఎస్ఐలు సాయిరాం, ఎండి.ముజ్తబాఅలీ, పోలీసు సిబ్బందిని సుల్తాన్‌బజార్ అసిస్టెంట్ కమీషనర్ ఎం.మట్టయ్య అభినందించారు. ఈ కేసును సుల్తాన్‌బజార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళతో గొడవ.. రూ. 7లక్షల బ్రేస్‌లెట్ మాయం

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
కారులో ప్రయాణిస్తున్న ఒక మహిళతో దురుసుగా ప్రవర్తించిన ముగ్గురిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నేమోదు చేశారు. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. కోకాపేట ప్రాంతానికి చెందిన ఒక ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ యజమాని అంజలీరావు జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 45లో తన కారులో ప్రయాణిస్తున్నారు. శుక్రవారం రాత్రి 7 గంటల ప్రాంతంలో రోడ్ నంబరు 45లో ఎలక్ట్రిక్ స్కూటీపై వచ్చిన వాహనదారుడు ఆమె కారును ఢీకొట్టడంతో కారు వెనుక భాగం దెబ్బతింది. పారిపోవడానికి ప్రయత్నించిన వాహనదారుడి వాహన తాళం చెవులను ఆమె తీసుకొంది. దీంతో ఆగ్రహించిన వాహన డ్రైవర్ ఆమెను నెట్టివేయగా మరో కారుపై పడింది. దీంతో కారులో ఉన్న మహిళ కిందకు దిగడంతో గొడవ పెద్దదైంది. అదే సమయంలో మరో వాహనదారుడు సైతం అంజలీరావుతోగొడవకు దిగాడు. తాళం చెవులు ఇవ్వాలంటూ ఒత్తిడి చేశాడు. వాహనదారుడు మహిళతో అసభ్యంగా ప్రవర్తించి ఆమె నుంచి తాళం చెవులను లాక్కొన్నాడు. గొడవ అనంతరం గమనించగా అంజలీరావు చేతికి ఉన్న రూ. 7లక్షల విలువైన బ్రేస్‌లెట్ కనిపించలేదు. దీంతో ఆమె జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులువాహనదారుడు, మహిళతోపాటు, మరో వాహనదారుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వాహన తనిఖీలలో పట్టుబడ్డ నిషేదిత గుట్కా ప్యాకెట్లు

### ఇద్దరి పై కేసు నమోదు.

**బేగంపేట సెప్టెంబరు 13, ప్రభాతవార్త**
వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు నిషేదిత గుట్కా ప్యాకెట్లను పాన్‌షాప్‌లకు తరలిస్తున్న ఇరువురిని బేగంపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి నిషేదిత గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై బేగంపేట పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. బేగంపేట పోలీసుస్టేషన్ పెట్రో కారు 1లో విధులు నిర్వర్తిస్తున్న ఎస్సై షేక్ షఫీ తన సిబ్బందితో శ్యాంలాల్ బిల్డింగ్ హెచ్ పీ పెట్రోలు పంపు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో టీజీ 12ఏ 0281హోండా యాక్టివాపై ఇద్దరు వ్యక్తులు అక్కడికి చేరుకున్నారు. ఈ సమయంలో వాహనం లో ఉన్న బ్యాగులో ఏమున్నాయంటూ ప్రశ్నించారు. వారు అనుమానంగా సమాధానం చెప్పడంతో బ్యాగు తెరచి చూడగా అందులో నిషేదిత గుట్కా ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించారు. ఈ సంఘటనలో నిందితులైన భవానీనగర్ తలాబ్ కట్ట కు చెందిన ఈది బజార్‌కు చెందిన పాన్ మసాలా సప్లైయర్ సయ్యద్ మహమూద్ (56), ఛాంద్రాయణగుట్ట జీఎం కాలనీకి చెందిన అబ్దుల్లాబిన్ ఆలీ(49) లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సీహెచ్ శ్రావణ్‌కుమార్ తెలియజేసారు.


## మూడు రోజులుగా మిషన్ భగీరథ నీరు బంద్



మంచినీటి ట్యాంక్ వద్ద మంచినీళ్లను పట్టుకుంటున్న గ్రామస్థులు

**వెల్దుర్తి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
గత మూడురోజుల నుండి మిషన్‌భగీరథ నీరు బంద్‌కావడంతో మండలంలోని కుకునూరు గ్రామంలో నీటి ఎద్దడి ఏర్పడింది. గ్రామానికి మిషన్ భగీరథద్వారా వస్తున్న తాగునీరు మూడురోజుల నుండి బంద్‌కావడంతో తీవ్రమంచినీటి ఎద్దడి నెలకొందని గ్రామస్థులు తెలిపారు. దీంతో గ్రామంలో ట్యాంకర్‌ద్వారా నీరు త్రాగునీటికి తీసుకోవాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. గ్రామంలో పంచాయతీ బోరుబావులు ఉన్నప్పటికీ మోటర్లు కాలిపోవడంతో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడిందని అన్నారు. ప్రస్తుతం ట్యాంకర్ల ద్వారా నీరు అందిస్తున్నప్పటికీ గ్రామం పెద్దదికావడంతో నీరు సరిపోవడంలేదని, అధికారులు స్పందించి నీటి ఎద్దడి తీర్చాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఆకతాయిలకు ప్రభుత్వ పాఠశాలలు అడ్డా...



పాఠశాల వద్ద ఆకతాయిలు తాగిపడేసిన కల్లు సీసాలు దర్శనం

**వెల్దుర్తి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
మండలంలోని ఎలుకపల్లి గ్రామంలో ప్రభుత్వపాఠశాల వద్ద కల్లు సీసాలు దర్శనం ఇస్తున్నాయి. ప్రభుత్వపాఠశాలవద్ద కొందరువ్యక్తులు కల్లుతాగుతూ అక్కడే సీసాలను వదిలేసి అపరిశుభ్రంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. పాఠశాలలు మద్యం అడ్డాలుగా మారుతున్నాయని, కొందరు రాత్రివేళలో మద్యం సేవిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా ఇలాంటిఘటనలు జరగకుండా చూడాలని, గ్రామంలో ఎవరు ఇలాంటి అగత్యానికి పాల్పడవద్దని గ్రామస్థులు తెలిపారు. ఎవరు ఇలాంటి పనులు చేస్తున్నారని తెలిస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఈనెల 17న జిల్లా కబడ్డి సబ్‌జూనియర్ జట్ల ఎంపిక

**పాపన్నపేట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన పాపన్నపేటలో ఈనెల 17న జిల్లా కబడ్డి అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్‌జూనియర్ జట్ల ఎంపిక జరుగుతుందని జిల్లా సెక్రటరీ రమేష్ తెలిపారు. ఈనెల 17న పాపన్నపేట ఉన్నతపాఠశాల గ్రౌండ్లో ఉదయం 10గంటలకు ఎంపికలుంటాయని, ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు ఈనెల 25 నుంచి 28 వరకు నిజామాబాద్ జిల్లాలో జరుగబోయే రాష్ట్రస్థాయి అంతర్‌జిల్లాల కబడ్డి చాపియన్‌షిప్‌లో జిల్లా తరపున పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఇందులో పాల్గొనే క్రీడాకారులు 16సం.లోపు ఉండాలని, బరువు 55కిలోలకు మించి ఉండకూడదని వెల్లడించారు. మిగతా వివరాలకు 9010735121 నెంబర్లో సంప్రతించాల్సిందిగా సూచించారు.

## ఆలయ పరిసరాలల్లో బిజెపి స్వచ్ఛ భారత్



ఆలయ పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న బిజెపి నాయకులు

**సిర్గాపూర్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
బిజెపి పిలుపుమేరకు శనివారం బిజెపి మండలాధ్యక్షులు బిరాదర్ శంకర్ పాటిల్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలోభాగంగా ఆలయపరిసరాలను పరిశుభ్రంచేశారు. ప్రతి ఒక్కరు తమ ఇంటిపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యం తమ అదుపులో ఉంటుందని బిరాదర్ శంకర్‌పాటిల్ మండల ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో బిజెపి మండల మాజీ అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీనివాస్‌పాటిల్, బలరామ్, ఎస్సీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

## జిల్లాలో యూరియా కొరత లేదు

**-నానోయూరియాపై రైతులు దృష్టిసారించాలి**
**జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్..**

**నర్సాపూర్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
రైతులు యూరియాకోసం ఆందోళనచెందవద్దని జిల్లాలో రైతులకు సరఫరాకోసం యూరియా ఉందని, యూరియా కొరతలేదని జిల్లావ్యవసాయ అధికారి దేవకుమార్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండల పరిధిలోని ఆవంచ గ్రామంలోని రైతువేదికలో రైతులకు యూరియాపంపిణీని ఆయన పరిశీలించారు. అనంతరం గ్రామంలో నానోయూరియా వినియోగంపై క్షేత్ర సందర్శనలో భాగంగా రైతులకు ఆయన అవగాహనకల్పించారు. ఈ సందర్భంగా ఆవంచ గ్రామంలోని భాస్కర్‌రెడ్డి అనే రైతు తన 13ఎకరాల వరిపొలంలో నానోయూరియా డ్రోన్‌ద్వారా పిచికారిచేయించగా పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్‌తోపాటు ఏఆర్ఎస్ నత్నాయపల్లి శాస్త్రవేత్త లక్ష్మణ్, ఏడిఏ సంధ్యారాణి, మండల వ్యవసాయ అధికారిణి దీపిక, ఏఈఓ రుతు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**-బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్**



సమావేశంలో మాట్లాడుతున్న పాపగారి రమేష్‌గౌడ్, తదితరులు

**నర్సాపూర్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
కేంద్రంలో బిజెపిపార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో ప్రవేశపెట్టిన ప్రజాసంక్షేమపథకాలను ప్రజల్లోకితీసుకెళ్లాలని బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్ అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలో బిజెపి పట్టణ అధ్యక్షులు నీరుడు చంద్రయ్య, కార్యదర్శి సంఘసాని రాజుల ఆధ్వర్యంలో సేవాపక్షం పట్టణస్థాయి కార్యశాల సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పెద్ద రమేష్‌గౌడ్, జిల్లాకార్యదర్శి బాదే బాలరాజ్, పట్టణ కన్వీనర్ గుండం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళీ దుర్గమ్మ దర్శనం బంద్...

**-సింగూరు నుండి 9675 క్యూసెక్కుల వరద**
**-పరిస్థితి సమీక్షించిన అదనపు కలెక్టర్, అడిషనల్ ఎస్పీ**

**పాపన్నపేట, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
ఏడుపాయల వన దుర్గమ్మ ఆలయాన్ని శనివారం మళ్ళీ మూసివేశారు. సింగూరు నుండి 9675 క్యూసెక్కుల నీటిని దిగువకు వదలడంతో, ఘనపురం ఆనకట్ట మళ్ళీ పొంగి పొర్లుతుంది. ఆలయం ముందు నుండి వరద వెళ్తుండటంతో, ఇరిగేషన్ అధికారుల సూచన మేరకు ఆలయాన్ని మూసివేశారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని రాజగోపురంలో ఉంచి పూజలు చేస్తున్నారు. జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్ వేరు వేరుగా ఏడుపాయలకు వచ్చి, అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం ఆలయం ముందు నుంచి వెళ్తున్న మంజీరా వరదలు పరిశీలించారు. అటువైపు భక్తులెవరు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్టాపర్లు ఏర్పాటు చేయాలని, ఘనపురం ఆనకట్ట వైపు ఎవరు వెళ్ళొద్దని, మత్స్యకారులు, పశువుల కాపర్లు నది వైపు వెళ్ళకుండా చూడాలని సూచించారు.



వరద ఉధృతిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ఎం.నగేష్

## నర్సింగ్ వృత్తివిద్యలో విద్యార్థినులు రాణించాలి

**-ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి**



కార్యక్రమంలో పాల్గొన్న నర్సింగ్ విద్యార్థినులు

**గజ్వేల్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
గజ్వేల్ పట్టణంలోని ప్రగతి జూనియర్ కళాశాలలో శనివారం ఎంపిహెచ్‌డబ్ల్యూ మొదటి సంవత్సరం విద్యార్థులకు క్యాపింగ్ సెరిమనీ కార్యక్రమాన్ని స్థానిక కోల అభిరామ్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నర్సింగ్ వృత్తివిద్యా కోర్సు అభ్యసిస్తున్న విద్యార్థినులను అభినందించారు. విద్యార్థులు ఎంచుకున్న నర్సింగ్ వృత్తి చాలా పవిత్రమైనదని, బాధ్యతతో కూడుకున్నదన్నారు. భవిష్యత్తులో ఈ వృత్తిలో బాగా రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ వరలక్ష్మి, భాస్కర్‌రెడ్డి, బిక్షపతి, అనిల్, కృష్ణ, సాయినాథ్, కనకరాజు, భానుచందర్, సంతోషికుమారి, అస్మాఖానమ్, భాస్కర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో సెంట్రల్ లైటింగ్

**-ఎమ్మెల్యే రోహిత్‌రావు సహకారంతో అభివృద్ధి దిశగా ముందడుగు**
**-టిపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు**



క్రేన్ సహాయంతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుచేస్తున్న దృశ్యం

**రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు వేగం పుంజుకుంటున్నాయి. శనివారం స్థానిక ఎస్సీకాలనీ నుంచి మెదక్ రోడ్డు బ్రిడ్జి వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటుకు టిపిసిసి సభ్యుడు చౌదరి సుప్రభాత్‌రావు ప్రారంభం చేశారు. సుమారు రూ.కోటికి పైగా వ్యయంతో చేపడుతున్న ఈప్రాజెక్టులో భాగంగా 200 బటర్‌ఫ్లై లైట్లను ఏర్పాటు చేయనున్నారు. ఈసందర్భంగా చౌదరి సుప్రభాత్‌రావు మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధిలో స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు చూపుతున్న సహకారం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమేష్‌రెడ్డి, సరాఫ్ యాదగిరి, మర్కు గంగారం, చింతల స్వామి, పిట్ల ప్రకాష్, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, ఎనిశెట్టి అశోక్, బీర రామచంద్రం, దారం సంతోష్‌కుమార్, బొట్ల బాబు, విప్లవ్, గొల్పర్తి రాము, ఎర్రగొల్ల రమేష్, ఎర్రం యాదగిరి, చిలుక విరాట్, చింతల నరేష్‌తోపాటు స్థానికప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## 17న ప్రతి గ్రామంలో జాతీయ జెండాను ఆవిష్కరించాలి

**చిన్నకోడూరు, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఈనెల 17న ప్రతి గ్రామంలో జాతీయజెండాను ఆవిష్కరించాలని బిజెపి మండలపార్టీ అధ్యక్షులు సూరగోని శేఖర్‌గౌడ్ అన్నారు. చిన్నకోడూరు మండలకేంద్రంలో శనివారం సేవాపక్షంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆయనపాల్గొని మాట్లాడారు. 17న ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా స్వచ్ఛభారత్‌లో భాగంగా పరిసరాలను పరిశుభ్రంచేయాలని, ప్రతిగ్రామంలో దివ్యాంగులకు సన్మానకార్యక్రమం, రక్తదానశిబిరాలు నిర్వహిద్దామన్నారు. అమ్మపేరుతో మొక్కను నాటాలని పార్టీశ్రేణులకు సూచించారు. కార్యక్రమంలో పిట్ల పరశురాములు, వనజ, బస్వరాజ్, మహేష్, అక్కి సంతోష్‌కుమార్, బాపయ్య, నరేందర్, రాజేష్, స్వామి, కిషన్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ హౌజ్ అరెస్టు



బిజెపి ఎమ్మెల్సీ, బిజెపి జిల్లా అధ్యక్షులను హౌజ్ అరెస్టు చేసిన పోలీసులు

**రామచంద్రాపురం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
కేబల్ ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ధర్నాకు భారతీయ జనతా పార్టీ మద్దతు ప్రకటించినందున రామచంద్రాపురం పట్టణంలోని బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు చిన్నమైల్ గోదావరి అంజిరెడ్డిలు ధర్నాకు వెళ్లకుండా పోలీసులు శనివారం హౌజ్ అరెస్టుచేశారు. ఈసందర్భంగా చిన్నమైల్ గోదావరి, అంజిరెడ్డిలు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి అనాలోచిత వైఖరిమూలంగా తెలంగాణ ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్, చిన్నస్థాయి కేబుల్ ఆపరేటర్లు తీవ్ర ఇబ్బందుల్లో పడుతున్నారన్నారు. అక్రమ అరెస్టులు తగవని వారు హెచ్చరించారు. గతంలో రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ లాగే కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని దుయ్యబట్టారు.

## మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచాలి

**-ఎఐటియుసి జిల్లా ఉపప్రధాన కార్యదర్శి చిరంజీవి**

**నాగల్‌గిద్ద, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు పెంచాలని ఎఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి డిమాండ్‌చేశారు. శనివారం చిరంజీవి విలేకరులతో మాట్లాడుతూ కార్మికుల వేతనాలు పెంచాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయినా పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తంచేశారు. కార్మికులకు 26వేల రూపాయలకు వేతనాలుపెంచి, ఉద్యోగభద్రత కల్పించాలని, ఈఎస్, పిఎఫ్, బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్‌చేశారు. అధికారులు స్పందించి వేతనాలు పెంచకపోతే రానున్న రోజుల్లో సమ్మె చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు అశోక్, మిషన్ భగీరథ కార్మికులు నగేష్, శివరాజ్, అశోక్, కాశీనాథ్, శంకరప్ప, మల్లికార్జున్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## తపస్ మండల నూతన కమిటీ ఏకగ్రీవం


**నర్సాపూర్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
నర్సాపూర్ పట్టణంలో శనివారం మండల తపస్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమేరకు తపస్ నర్సాపూర్ మండల అధ్యక్షులుగా సిపి.శివకుమార్ (ఎస్‌జిటి, ఎంపియుపిఎస్ తుజాల్‌పూర్), ప్రధాన కార్యదర్శిగా కె.రవికుమార్ (ఎస్‌జిటి ఎంపిపి ఎస్.నారాయణపూర్), కోశాధికారిగా సిహెచ్.కృష్ణ (జెడ్పిహెచ్ఎస్ రుస్తుంపేట) ఉపాధ్యక్షులుగా బి.ప్రవీణ్‌కుమార్ (జడ్‌పిహెచ్ఎస్ రుస్తుంపేట), పి.శ్రీనివాస్ (ఎంపిపిఎస్ రుస్తుంపేట,), హర్షవర్ధన్‌రెడ్డి (ఎంపియుపిఎస్ అహ్మద్‌నగర్), కార్యదర్శులుగా చెన్నారెడ్డి (ఎస్జీటి ఎంపిపిఎస్ కాకజ్‌మజ్దూర్), టీ.కిష్టయ్య (ఎస్జీటి ఎంపిపిఎస్ మంతూర్), జి.రాజు (ఎస్జిటి ఎంపిపి ఎస్.తిరుమలాపూర్) ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తపస్ డివిజన్ ఇన్చార్జి నాయిని నరేందర్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రాంచందర్‌నాయక్, కొండల్ తెలిపారు.

## నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

**నర్సాపూర్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
నర్సాపూర్‌లోని ప్రభుత్వ డిగ్రీకళాశాలలో డిగ్రీ మొదటిసంవత్సరం అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు స్పాట్ అడ్మిషన్లు చేపడుతున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.హుస్సేన్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ మొదటిసంవత్సరం అడ్మిషన్లు సెప్టెంబర్ 15, నుంచి 16, 2025 వరకు రెండురోజుల పాటు జరగనున్నాయని తెలిపారు. ఉదయం 10:00గంటల నుంచి సాయంత్రం 5:00గంటల వరకు విద్యార్థులు సిద్ధమవ్వాలని ప్రిన్సిపల్ కె.హుస్సేన్ సూచించారు. కళాశాలలో బిఎ(ఇంగ్లీష్‌మీడియం, తెలుగు మీడియం), బి.కామ్(ఇంగ్లీష్‌మీడియం), బిఎస్సి(ఇంగ్లీష్‌మీడియం, తెలుగు మీడియం)కోర్సులకు మిగిలినసీట్లకు అర్హతకలిగిన అభ్యర్థులు తమ డాక్యుమెంట్లతో కళాశాలకు హాజరుకావాలన్నారు. విద్యార్థులు ఎస్ఎస్సి మార్క్స్ మెమో, ఇంటర్‌మెమో, ట్రాన్స్ఫర్‌సర్టిఫికేట్, కులంసర్టిఫికేట్(లేటెస్ట్), ఆదాయ సర్టిఫికేట్(లేటెస్ట్), నివాససర్టిఫికేట్, ఆధార్‌కార్డ్, మొబైల్‌నెంబర్, అన్ని బోనఫైడ్స్, ఫోటో, సిగ్నేచర్‌తో కళాశాలలో సంప్రతించాలన్నారు. అధిక సమాచారం కోసం కళాశాల సంప్రతించండి: 9000958212.

# లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం


**-రాజీయే రాజమార్గం**
**-లోక్ అదాలత్‌లో తీర్పు అంతిమతీర్పు**
**-జూనియర్ సివిల్ జడ్జ్ ఎం. హేమలత**




లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరిస్తున్న జూనియర్ సివిల్ జడ్జ్ న్యాయమూర్తి ఎం.హేమలత, తదితరులు

**నర్సాపూర్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
లోక్ అదాలతో ద్వారా కక్షిదారులకు సత్వర న్యాయం జరుగుతుందని పేర్కొంటూ ఇందుకు రాజీ పడటమే రాజమార్గమని జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ న్యాయమూర్తి ఎం.హేమలత పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్‌లోని కోర్టులో మెదక్ జిల్లా నర్సాపూర్ మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ నర్సాపూర్ న్యాయమూర్తి ఎం.హేమలత మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం పొందవచ్చని తెలిపారు. ఈ లోక్ అదాలత్ ఇచ్చినతీర్పు అంతిమ తీర్పు అని తెలియజేశారు. ఈమేరకు కక్షిదారులు గ్రామీణ ప్రాంతాల్లో క్షణికావేశంలో ఇరువర్గాలు తగదాలు పడి కోపతాపాలు పెంచుకొని పరస్పరం కేసులు నమోదు చేయించుకొని కోర్టుచుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీంతో తమ తమ విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారాని అన్నారు. ఇందుకోసం కక్షిదారులు రాజీ చేయదగ్గ కేసులలో ఇరు వర్గాలు వారు జాతీయ లోక్ అదాలత్‌కు హాజరై తద్వారా రాజీ కుదుర్చుకొని రాజీపడి కలిసిమెలిసి ప్రేమానురాగాలతో ఉండడమే ఉత్తమమని అన్నారు, ఈకార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్.రాఘవేందర్, ప్రభుత్వ సహాయ న్యాయవాది పి.సుధాకర్, లీగల్ సర్వీసెస్ న్యాయవాది బి.స్వరూపరాణి, లీగల్ సర్వీస్ బెంచ్ మెంబర్ మధుశ్రీశర్మ, సీనియర్ న్యాయవాది ఇక్బాల్ జాఫర్, న్యాయవాదులు ఎ.శ్రీనివాస్, ఈ.సత్యనారాయణ, నాగరాజు, కె.రాజునాయక్, ఎండి.ఆరిఫ్, ఎ.సాయిరాం, జె.రవినాయక్, కోర్టు సిబ్బంది, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ సిబ్బంది, పోలీస్ కోర్ట్ కానిస్టేబుల్స్, కక్షిదారులు పాల్గొన్నారు.

## ప్రతాప్‌రెడ్డిని పరామర్శించిన ఈటల రాజేందర్



వజ్రమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపి ఈటల రాజేందర్

**జగదేవ్‌పూర్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మాతృమూర్తి వంటేరు వజ్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయంతెలుసుకున్న మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ శనివారం జగదేవ్‌పూర్ మండలం దౌలాపూర్ గ్రామంలోని ప్రతాప్‌రెడ్డి స్వగృహానికివచ్చి ప్రతాప్‌రెడ్డితోపాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వజ్రమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయనవెంట బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్‌ముదిరాజ్, జగదేవ్‌పూర్ మండలపార్టీ అధ్యక్షుడు దాసరి ఐలయ్యయాదవ్, సీనియర్ నాయకులు శ్రీధర్, బుద్ద మహేందర్, ఐలయ్య, లక్ష్మణ్‌గౌడ్, కుమార్, బీమరి గణేష్, రాజ్ కుమార్, నర్ర నర్సింలు, హరికృష్ణచారి తదితరులు ఉన్నారు.

## తైబజార్ రద్దుతో చిరువ్యాపారులకు ఊరట

**-ఎమ్మెల్యే రోహిత్‌రావు ఫ్లెక్సీకి పాలాభిషేకంతో కృతజ్ఞత**

**రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
రామాయంపేట మున్సిపాలిటీ తైబజార్ రద్దుతో చిరువ్యాపారులు సంతోషం వ్యక్తంచేశారు. శనివారం స్థానిక చిరువ్యాపారులు, రైతులు, కూరగాయల వ్యాపారులు కలిసి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు చిత్రపటానికి పాలాభిషేకంచేశారు. మున్సిపాలిటీపరిధిలో తైబజార్ వసూలును నిలిపివేసినట్లు అధికారికంగా ప్రకటించడంతో, అప్పటివరకు ఆర్థికభారం ఎదుర్కొంటున్న ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. తమ సమస్యను గుర్తించి, తక్షణమే పరిష్కారం అందించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతగా ఈప్రత్యేకకార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.

## మాసాయిపేటలో చోరీ సిసి కెమెరాల్లో రికార్డు

**వెల్దుర్తి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
మాసాయిపేట మండలంలో శుక్రవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. గుర్తుతెలియని ఒక వ్యక్తి గ్రామంలోని లాండ్రీషాప్ తలుపులు ధ్వంసం చేసి అందులోని నగదును ఎత్తుకెళ్లారు. అలాగే పక్కన ఉన్న కిరణ్ షాపులో సైతం చోరీకిపాల్పడి దొంగలు నగదును ఎత్తుకెళ్లినట్టు బాధితులు తెలిపారు. అనంతరం సాయిబాబా దేవాలయం వద్ద తాళాలు ధ్వంసం చేసే ప్రయత్నం చేయగా ఆవీడియో సిసి కెమెరాలో రికార్డు అయింది. ఈవిషయం పోలీసులకు తెలపడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యావ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న కాంగ్రెస్ సర్కార్

**-విలేకరులతో ఎబివిపి రాష్ట్రకార్యదర్శి మాచర్ల రాంబాబు**

**జహీరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలల్లో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్ ఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లించకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విద్యావ్యవస్థను భ్రష్టుపట్టిస్తోందని అఖిలభారత విద్యార్థిపరిషత్ రాష్ట్రకార్యదర్శి మాచర్ల రాంబాబు దుయ్యబట్టారు. శనివారం జహీరాబాద్ పట్టణంలో స్థానిక సిద్దార్థ పాఠశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రబడ్జెట్‌లో 40శాతం విద్యారంగానికి నిధులు కేటాయించినట్లు పేర్కొనడం పచ్చి అబద్ధమని, 40శాతం నిధులు కేటాయిస్తూ రంగాలవారీగా శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. అధికారంలోకి వస్తే ఏడాదికి 2లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీచేసి అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా కేవలం 37500 ఉద్యోగాలు మాత్రమే భర్తీచేసి నిరుద్యోగ యువతను మోసం చేస్తోందని దుయ్యబట్టారు.

**గ్రూప్-1 ఫలితాలపై సిబిఐ విచారణ చేపట్టాలి...**
రాష్ట్రంలో ఇటీవల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిన గ్రూప్-1 ఫలితాలపై పరీక్షలు రాసిన అభ్యర్థులలో తీవ్ర అనుమానాలు ఉన్నందున ప్రభుత్వం వెంటనే సిబిఐ విచారణకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రూప్-1 ఫలితాలలో ముఖ్యమంత్రి బంధువులు, అన్నదమ్ములు, మంత్రులకు 500పైగా అభ్యర్థులనుంచి కోటి రూపాయలకు పైగా ముడుపులుతీసుకుని వారికి ఉద్యోగాలు కట్టబెట్టాలని ప్రభుత్వంచూస్తోందని ఆరోపించారు. ప్రభుత్వయూనివర్సిటీ భూములను అమ్ముకుంటూ ప్రయివేట్‌యూనివర్సిటీలకు వత్తాసు పలుకుతుందని మండిపడ్డారు. ప్రయివేట్ జూనియర్ డిగ్రీకళాశాలలకు బకాయిలు చెల్లించకుండా యూనివర్సిటీలకు కమిషన్లు తీసుకుని స్కాలర్‌షిప్ ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లిస్తోందని ఆరోపించారు. రాష్ట్రప్రభుత్వం స్పందించి కళాశాలలకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్‌చేశారు. సమావేశంలో ఎబివిపి ఉమ్మడి మెదక్ జిల్లా కన్వీనర్ ఆకాష్, సంగారెడ్డి జిల్లా కన్వీనర్ రాజేష్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ ప్రవీణ్, రాష్ట్ర అగ్రివిజన్ కన్వీనర్ మానస, సిద్దిపేట కన్వీనర్ ఆధిత్య తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారం

**-సీనియర్ సివిల్ జడ్జి కవితాదేవి**

**జహీరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
జహీరాబాద్ పట్టణలోని కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో పలు కేసులను పరిష్కరించినట్లు సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవితాదేవి పేర్కొన్నారు. సీనియర్ కోర్టు విభాగంలో 89 బ్యాంక్ పియల్సి కేసులు, 14 సైబర్ క్రైమ్ కేసులు, 6 సివిల్ కేసులు పరిష్కారం కాగా 89 లక్షల 08వేల 130 రూపాయలను వసూలు అయ్యాయన్నారు. ప్రిన్సిపల్ జూనియర్ కోర్టు, ఏడియం కోర్టు విభాగాలలో 8క సివిల్ కేసులు, 44 క్రమినల్ కాంపౌండ్ కేసులు, 37 అడ్మిషన్ కేసులు, 9 ఎక్సైజ్ కేసులు పరిష్కారం అయి 64500 రూపాయలు వసూలు అయ్యాయన్నారు.

## జాతీయ పునర్నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలి

**-ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు**

**జహీరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
జాతీయ పునర్నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందని ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు అన్నారు. శనివారం పట్టణంలోని సిద్దార్థ హైస్కూల్‌లో ఎబివిపి మెదక్ విభాగ్ అభ్యాస వర్గ ప్రారంభం కార్యక్రమంలో రాంబాబు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి మహంత్ సిద్దేశ్వర నందగిరి మహారాజ్, ఎబివిపి మెదక్ విభాగ్ కన్వీనర్ ఆకాష్, కార్యదర్శి అక్షణ్, జిల్లాప్రముఖ్ మాధవరెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల కన్వీనర్‌లు రాజు, ఆదిత్య, అగ్రివిజన్ రాష్ట్ర కన్వీనర్ మానస, రాష్ట్ర సోషల్ మీడియా కో-కన్వీనర్ ఉదయ్‌సాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేష్, ప్రసాద్, ఎబివిపి పూర్వ కార్యకర్తలు దత్తాత్రి జగన్నాథ్, మహిపాల్‌రెడ్డి, విశ్వనాథ్, శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, ఆనంద్, ఈశ్వర్, నరేష్, సాయిలు, నవీన్, శ్రీనివాస్, తుక్కప్ప, ఆంజనేయులు, బస్వరాజ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 4334 కేసులు పరిష్కారం

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవానిచంద్ర**

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని కోర్టు ఆవరణలో జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికారసంస్థ ఆదేశాలమేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ సౌజన్యంతో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ జి.భవానిచంద్ర పేర్కొన్నారు. శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో 3850 క్రిమినల్ కేసులు, 22సివిల్ కేసులు, 21మోటారు వాహన ప్రమాద కేసులు, 40 ప్రీలిటిగేషన్ కేసులు, 58బ్యాంక్ రికవరీకేసులు, 105సైబర్‌క్రైమ్‌కేసులు, 238విద్యుత్‌చౌర్యం కేసులు పరిష్కారమయ్యాయన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ప్రత్యేకన్యాయమూర్తులు కె.జయంతి, జి.సునీత, లావణ్య, బి.సౌజన్య, దీప్తి, అనిత, న్యాయమూర్తి కె.ధనలక్ష్మి, టి.దుర్గారాణి, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రభుధాన్యం, సత్యనారాయణ, జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, డిసిపి సత్తయ్య, న్యాయవాదులు, పోలీసులు బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.